తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి

బుధవారం
11 మార్చి 2026

పేజీలు : 8



# మర్రిగూడ కస్తూర్బాలో 'ఆకలి కేకలు'

## ప్రత్యేక అధికారి ప్రత్యేక మెనూ... విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం..

- నాసిరకం వంటకాలు డ్రమ్ములకొద్దీ ఆహారం పారవేత
- నన్ను ఎవరు ఏమి చేయలేరు... ఎమ్మెల్యే మనిషిని అంటూ అధికారి...
- ఆరోపణలు వచ్చినా... అధికార పార్టీ నాయకుల అండతో ఇక్కడే మకాం వేసిన అధికారి?




**మర్రిగూడ (జనంసాక్షి)**
చదువుకోవడానికి వచ్చిన ఆడపిల్లలు... కడుపు నిండా తిండి లేక, పోషకాహార లోపంతో అలమటిస్తున్నారు. భవిష్యత్తు కోసం కలలు కంటున్న ఆ చిన్నారుల కడుపులు మాత్రం ఖాళీగా ఉంటున్నాయి. మర్రిగూడ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు విస్తుగొల్పుతున్నాయి. పాఠశాల ప్రత్యేక అధికారి వ్యవహార శైలిపై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మెనూ పత్తా లేదు.. ప్రత్యేక అధికారికి మాత్రమే స్పెషల్!**
ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి. కానీ, ఇక్కడ సీన్ రివర్స్. 265 మంది విద్యార్థులు ఉన్న చోట, వంటకాలను నాసిరకంగా వండుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వారానికి ఒకరోజు పెట్టాల్సిన స్నాక్స్ కోసం, 10 కిలోల పిండి అవసరమైతే, కేవలం 4 కిలోలతో సరిపెడుతున్నారు. అందరికీ సరిపడా పకోడీలు కూడా రావడం లేదని విద్యార్థినులు వాపోతున్నారు. నాణ్యత లేని వంటకాల వల్ల చాలా ఆహారం, డ్రమ్ములకొద్దీ వృథాగా పారబోయాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు ప్రత్యేక అధికారి మాత్రం ప్రతిరోజూ తన కోసం ప్రత్యేకమైన వంటకాలను, ఇంటికి కూడా సరుకులను తీసుకెళుతున్నారనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి.

**ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి..భయభ్రాంతు ల్లో విద్యార్థులు..**
ఏదైనా ప్రశ్నిస్తే ఎమ్మెల్యే మనిషిని, నన్నెవరూ ఏమీ చేయలేరంటూ, ప్రత్యేక అధికారి బెదిరింపులకు పాల్పడుతున్నారని సమాచారం. ఆడపిల్లలు కావడంతో, భయంతో వారు మౌనం వహిస్తున్నారని, ఈ బలహీనతనే అధికారి తనకు ఆసరాగా మార్చుకుంటున్నారని తెలుస్తోంది. గతంలో ఇదే పాఠశాలలో జరిగిన ఒక విషాద సంఘటనను గుర్తు చేసుకుంటూ, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

**ఎమ్మెల్యే కీర్తికి మచ్చ తెచ్చేలా..**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కోటి 50 లక్షల రూపాయల సొంత నిధులతో, ఈ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. విద్యార్థుల సౌకర్యార్థం 9 తరగతి గదులు, 36 బాత్‌రూమ్‌లు, విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి ఆహారం అందాలనేది ఎమ్మెల్యే కోమటిరెడ్డి ఆశయం.. కానీ ప్రత్యేక అధికారి తీరు వల్ల కోట్లు ఖర్చుపెట్టి, కల్పించిన వసతులు అపహాస్యం పాలవుతున్నాయి. ఇది ఎమ్మెల్యే ప్రతిష్టకు కూడా భంగం కలిగించేలా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చాలీచాలని ఆహారంతో విద్యార్థులు తీవ్ర పోషకాహార లోపానికి గురయ్యే, ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పేదరికంలో ఉండి చదువు కోసం వచ్చిన తమ పిల్లల పట్ల ఇలాంటి నిర్లక్ష్యం తగదని, తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. స్థానిక నేతల అండ చూసుకుని ప్రత్యేక అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే, సంబంధిత అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు కలుగజేసుకుని, విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మర్రిగూడ ప్రజలు కోరుతున్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందాలి

సూర్యాపేట (జనంసాక్షి):
వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ వారి మన్ననలను పొందాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం సమీపంలో నూతనంగా ప్రారంభించిన వివాహ షాపింగ్ మాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వివాహ షాపింగ్ మాల్ మేనేజ్మెంట్ శింగిరికొండ,రవీందర్, శింగిరికొండవంశీ ఆయనను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వివాహ శుభకార్యాలకు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా సూర్యాపేటలోనే వివాహ షాపింగ్ మాల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పలువురు ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రతా నియమాలతోనే ప్రమాదాల నివారణ

### సి.జి.ఎం. నాగమల్లేశ్వర రావు

**డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం**

**పాలకవీడు( జనంసాక్షి) :**
మండలంలో భవానిపురం సున్నపురాయి గని " డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో 55 వ జాతీయ భద్రతా వారోత్సవాల" ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ (పిడిఎ ) ఎస్..నాగమల్లేశ్వర రావ్, సేఫ్టీ కమిటి జనరల్ సెక్రటరి పి.యస్.రావ్, కంపెని కార్మికులు, స్టాఫ్, సెక్యూరిటి సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన, భద్రతా శపథం చేసి వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ చీఫ్ జనరల్ మేనజర్ ఎస్.నాగ మల్లేశ్వర రావు మాట్లాడుతూ ఈ సంవత్సరపు జాతీయ భద్రతా నినాదం అయిన " భద్రతను పెంపొందించటానికి ప్రజలను నిమగ్నం చేయండి మరియు విద్యావంతులుగా మార్చి శక్తివంతులను చేయండి " అనే నినాదం గురించి మరొక మారు విపులంగా వివరిస్తూ భద్రత గురించి అవగాహన కలిగివుండటం ద్వారా



నిర్వహణ లోపాలు తలెత్తి ప్రమాదాలు జరుగకుండా,ఆకస్మిక ప్రమాదాల బారిన పడకుండా మనం ఎప్పుడూ జాగ్రత్తగా ఉండేలా,అందరి భాగస్వామ్యంతో పని చేయాలని అన్నారు. మిగతా 7లో

జనంసాక్షి

# ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





**కల్లూరు మార్చి 10 (జనంసాక్షి):** ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మున్సిపాలిటీ పాలకవర్గానికి అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామాల్లో , పట్టణాలలో ,పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే 99 రోజుల ప్రణాళిక ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేపట్టబోయే పనులను, ప్రభుత్వ మార్గదర్శకాలను వివరించారు.పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఏర్పడిన నాటి నుంచి చైర్మన్ మోహన్ నాయక్ మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులతో కలిసి వార్డులలో తిరిగి సమస్యలు గుర్తించటం, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ముమ్మరంగా పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్ల ఏర్పాటు, త్రాగునీటి సరఫరా,చెత్త సేకరణ వంటి పనులు చేపట్టి గ్రామాలను తీర్చిదిద్దడం పట్ల ఎమ్మెల్యే రాగమయి మున్సిపాలిటీ పాలక వర్గాన్ని, అధికారు లను అభినందించారు. రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీలో నూతన మున్సిపాలిటీ భవనము ఏర్పాటు చెయ్యటం జరుగుతుంది అని తెలిపారు.కల్లూరు మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ సమస్య, ఏకలవ్య కాలనీ ప్రజలు సమస్య మున్సిపాలిటీలో అన్ని వార్డులో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరిస్తాము అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్, మహిళా కౌన్సిలర్లు, ఏఎంసీ చైర్మన్ నీరజ దేవి, తదితరులు ఎమ్మెల్యే మట్టరాగమయిని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖాన్ ఖాన్ పేట సమీపంలో కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ వెనుక భాగంలో నూతనంగా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయనున్న చెత్త డంపింగ్ యార్డ్ స్థలాన్ని ఎమ్మెల్యే రాగమయి స్థానిక అధికారులు మున్సిపాలిటీ పాలకవర్గంతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి,, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, మున్సిపల్ కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, భూక్యరాంబాయి, కంభంపాటి రాధా, దాసరి సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ కంటి హాస్పిటల్, సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు, అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సావిత్రీబాయి పూలే వర్ధంతి



**హాలియా, మార్చి 10 జనం సాక్షి:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే వర్ధంతి కార్యక్రమం మంగళవారం అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి.ఆర్.టి.యు.టి.ఎస్ రాష్ట్ర సహాయ అధ్యక్షుడు మందా సైదులు రావు గౌతమ్ మాట్లాడుతూ నిమ్న వర్గాల ప్రజలు, మహిళల విద్యాభివృద్ధి కోసం, సాంఘిక దురాచారాల నిర్మూలనకు, మహిళల చైతన్యానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని అన్నారు. ఆమె జీవితం నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యా సంఘం అధ్యక్షులు మేగావత్ మంగ్యా నాయక్, మేగావత్ హథీరామ్, వార్డు సభ్యురాలు మేగావత్ ఛాయాభాయి, యడవెల్లి సునీత, కమల, ధ్వాళీ, సోనీ, శారద, ధరావత్ దివ్య, శీలా, నేహా, శాన్వి ప్రియ, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# బోరు ఫుల్లు ప్రజలు హర్షం



**నూతనకల్ మార్చి10(జనంసాక్షి)** మండల కేంద్రంలోని మొదటి రెండు వార్డులలో నీటి కొరత ఉండటం వలన సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ వెంటనే స్పందించి మంగళవారం శంభు లింగేశ్వర స్వామి గుడికి ఎదురుగా బోరు వేయించడం జరిగింది బోరు సక్సెస్ కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు వేసవి నీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలలో భాగంగా ప్రజల దాహార్తి తీర్చడం జరిగింది రానున్న వేసవికాలంలో ఎలాంటి నీటి కొరత లేకుండా చేస్తున్నామని సర్పంచ్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శర్మ ,వార్డు సభ్యులు ఉప్పుల వీరు యాదవ్, దానబోయిన మంగమ్మ గోవర్ధన్, మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి,సంగినేని సురేందర్, గ్రామ పెద్దలు, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అవకాశం ఇస్తే ఏ రంగంలో అయినా రాణిస్తారు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**దేవరకొండ, మార్చి 10(జనంసాక్షి):** దేవరకొండ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారి సతీమణి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం రిటైర్డ్ మహిళా ఉద్యోగుల ను శాలువాతో సత్కారించి, శుభాకాంక్షలు తెలిపారు.ఏ దేశంలో అయితే మహిళలకు సమానత్వం, సాధికారత లభిస్తుందో ఆ దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా మహిళలను గౌరవించాలని అనేక పోరాటాలు జరిగాయాని తెలిపారు. మన దేశంలో సావిత్రి భాయి పూలె, రాష్ట్రంలో దుర్గా భాయ్ దేశ్ ముఖ్ వంటి వారు మహిళలు బాలికల విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని వెల్లడించారు. కాకతీయ రాజులకు ఎదురు తిరిగిన వీరవనితలు సమ్మక్క, సారలమ్మ లను స్ఫూర్తిగా తీసుకోవాలని, తన భూమిని కాపాడుకోవడం కోసం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలకు అవకాశం ఇస్తే ఏదైనా సాధిస్తారని అన్నారు. మహిళా సాధికారతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుందని తెలిపారు. రాష్ట్రంలో అమలయ్యే అన్ని సంక్షేమ పథకాలు మహిళల పేరుమీదనే ఉన్నాయని అన్నారు. మహిళా సంక్షేమని ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక పథకాలు అందిస్తుందని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని, విద్యా, ఉద్యోగ రంగాలలో ఆడపిల్లలే ముందు వరుసలో నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు పారి శ్రామికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల అధ్యక్షులు టీ.నర్సింహా, కార్యదర్శి చంద్రమౌళి, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.



- సామజికంగా, ఆర్థికంగా మహిళలు ఎదిగినప్పుడే సమాజం బాగుంటుంది
- విద్యా, ఉద్యోగ రంగాలలో ఆడపిల్లలే ముందు వరుసలో నిలుస్తున్నారు
- భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మే మనకు ఆదర్శం
- మహిళా సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది
- కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం
- నేనావత్ బాలు నాయక్, దేవరకొండ శాసనసభ్యులు



# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129వ, వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్, పూలే విగ్రహ దాత, బీజేపీ రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది మాజీ కౌన్సిలర్ వుర గాయత్రి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే భారతదేశ మహిళల హక్కులు, మహిళల సాధికారిత కొరకు చదువే మార్గమని భావించారని అన్నారు. ఆశయ సాధన కొరకు మనమందరం కృషి చేయాలని, అప్పుడే వారికి ఘనమైన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి నారాయణ గౌడ్, నిద్ర సంపత్ నాయుడు, చిలువేరు నరసింహారావు, కందాల భాస్కర్, గుండు కల్పన, పోతరాజు నరసయ్య, సముద్రాల రాంబాబు, బత్తుల దశరథ, మిట్టకోల యుగంధర్, తండు సతీష్ గౌడ్, బడుగు లక్ష్మీనారాయణ, భీమనపెల్లి వెంకటేశ్వర్లు, దోరపల్లి రవి,బైరు విజయ్ కృష్ణ, బండ పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు

**అశ్వరావుపేట మార్చి10,(జనంసాక్షి):**
09.03.26 సోమవారం మరియు 10.03.26 మంగళవారం సాయంత్రం 04 గంటలకు వరకుఅభ్యర్థుల నామినే షన్లు స్వీకరించబడును. పోటీ చేసే అభ్యర్థులు ఉమా మహేశ్వర రావు వారి మెడికల్ షాపు నందు నామినేషన్ పత్రాలు ఇవ్వవచ్చును వారు ఆ నామినేషన్ పత్రాలు స్వీకరించబడును.11.03.26 తారీకున 11 గంటల వరకు స్క్రూటి ని జరుప బడును మరియు 04. గంటలు లోపున లితిబిష్ట్రటతీజీలిజీశ్రీ అదే రోజున చేసుకోవచ్చు. సాయంత్రం 4 గంటలు తరువాత ఎలక్షన్లు లో నిలబడిన అభ్యర్థుల పేర్లు ప్రకటించబడును. 15.03.26 న వాసవి కన్యక పరమేశ్వరి కళ్యాణ మండపం నందు ఉదయం . 09. గంటలునుండి మధ్యాహ్నం 02. గంటల వరకు ఎలక్షన్ ప్రక్రియ జరుగును తరువాత 03. గంటలు నుండి కౌంటింగ్ జరుగును . కౌంటింగ్ అయిన తరువాత గెలిచిన అభ్యర్థి పేరు ప్రకటించబడును పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా వేయి రూపాయలు కట్టి నామినేషన్ పత్రాలు ఉమా మహేశ్వర రావు దగ్గర నుంచి తీసుకోగలరు రేపు అనగా సోమవారం 09.03.26 సాయంత్రం రెండు గంటలు లోపున మీ దగ్గర ఉన్న అన్ని యూనియన్ ప్రెసిడెంట్ లు వారి దగ్గర ఉన్న సభ్యత్వ రసీదు బుక్స్ తప్పనిసరిగా సమన్వయ కమిటీకి అప్పజెప్పగలరు ఇట్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎలక్షన్ కమిటీ మరియు సమన్వయ కమిటీ ,కొనిజర్ల ఉమా మహేశ్వర రావు, కోరుకొండ భోగేశ్వర రావు, చారు గుళ్ళ వెంకన్న బాబు.

# విశారదన్ మహారాజ్ ని, వెంటనే విడుదల చేయాలి

### బిసి, ఎస్సీ ఎస్టీ జేఏసీ జాక్ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి అవిరెండ్ల నాగేంద్రబాబు

**నేరేడుచర్ల (జనంసాక్షి):**



ఖమ్మం వెలుగుమట్ల భూ బాధితుల కోసం రాజ్యాంగ బద్ధంగా చేస్తున్న శాంతియుత నిరాహారదీక్ష చేస్తున్న డా. విశారదన్ మహారాజ్ , జాగృతి సంఘం అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిరాహార దీక్ష బగ్నం చేసి గురువారం తెల్లవారు జామున 5 గంటలకు పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. కల్వకుంట్ల కవిత, మాత్రం క్షేమంగా విడిచి పెట్టి, విశారదన్ మహారాజ్ ఇప్పటి వరకు పోలీస్ లు ఎక్కడుంచారో ఆచూకీ తెలుపడం లేదు.వెంటనే మానాయకుడు విశారదన్ మహారాజ్ ని విడుదల చేయాలని,బాధితుల పక్షాన శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న అరెస్టు చేసి పోలీసులు తీసుకెళ్లడాన్ని ×నేరేడుచర్ల మండల బీసీ, ఎస్సి ఎస్టీ జాక్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా బిసి, ఎస్సీ ఎస్టీ జేఏసీ జాక్హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి అవిరెండ్ల నాగేంద్రబాబు మాట్లాడుతూ బిసి ఎస్సీ ఎస్టీ జాక్ కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పోలీసుల తీరును ఖండిస్తున్నారు. మా నాయకుడు విశారదన్ మహారాజ్ ను వెంటనే చూపించాలని విడుదల చేయాలని. లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాతంగి సతీష్, మేడి నాగరాజు, పిడమర్తి నర్సింహా పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ బాదం

**బూర్గంపహాడ్ మార్చి 10 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ప్రజాపరిపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి మంగళవారం రూ.5లక్షల డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో డ్రైనేజీ లేకపోవడంతో వర్షాకాలంలో రోడ్డుపైకి మురుగునీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రగతి ప్రణాళికలో భాగంగా డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**మోరంపల్లి బంజర్‌లో:**
మండల పరిధిలోని మోరంపల్లిబంజర్లో సర్పంచ్ బొర్రా సుభద్ర ఆధ్వర్యంలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. ఈ భూమి



పూజ కార్యక్రమానికి సీఈవో నాగలక్ష్మి, ఎంపీడీవో జమలారెడ్డి, కార్యదర్శి భవానీ, ఉపసర్పంచ్ రవి తదితరులు హాజరై పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు నాగిరెడ్డి, సీతారామిరెడ్డి, నాగిరెడ్డి, రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, హనీఫ్, వెంకటకృష్ణ, శ్రీను, వీర్రాజు, జమాల్, పెద్దిరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన మండల సర్పంచుల ఫోరం

**కనగల్లు, మార్చి 10 (జనంసాక్షి)**
రాష్ట్ర రోడ్లు, భవనములు ు సినిమాటగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మండల సర్పంచుల ఫోరం మంగళవారం హైదరాబాదులో మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామ పంచాయతీల సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సర్పంచులు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో సర్పంచులు హాజరై ప్రజలతో మమేకమై వారి అవసరాలను తెలుసుకొని గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కారం వైపు ముందుకు వెళ్లాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుపు రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఓర్సు పెంటయ్య, సర్పంచులు నర్సింగ్ మురళీధర్ గౌడ్, చిలక రాజు సునీత వెంక టేశం, అందుగుల సువర్ణ వెంకటేశం, వంపు నాగమణి జానయ్య, పర్సనబోయిన వెంకటేశం, కదిరి సైదులు, బైరు నాగమణి నాగయ్య, మల్లేష్, బక్క రాజశేఖర్, పోచమల్ల సురేష్, మరి రాజేశ్వరి నరసింహ, ఎడ్ల గీతా గణేష్, కుంటి గోర్ల పార్వతమ్మ కృష్ణయ్య, తదితరులున్నారు.

### ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

# ఉపయోగించుకోవాలి

### సర్పంచ్ గాదుదల లింగరాజు యాదవ్

**నూతనకల్ మార్చి 10(జనంసాక్షి):**
మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామములో మంగళవారం ఆవులు, గేదెలు 4 నెలల కంటే ఎక్కువ వయస్సు ఉన్న దూడలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్య కేంద్రంలో సర్పంచ్ గాదుదల లింగరాజు యాదవ్ ప్రారంభించడం జరి గింది ఇట్టి అవకాశాన్ని రైతులు గ్రామ ప్రజలు సద్విని యోగించుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి శంకర్, ఉపసర్పంచ్ మంగళపల్లి నారాయణ, పాలకమండలి సభ్యులు మరియు రైతులు, గోపాలమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కల్లూరు మార్చి10(జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రావు సూచనల మేరకు ఖమ్మం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి ఆధ్వర్యంలో పట్టణంలో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, గౌరవ అతిథులుగా కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ కోటేశ్వరి కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా చౌదరి ఎంఈఓ నివేదిత, మహిళ ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్యవైశ్య సంఘం మహిళలు భారీగాహాజరైనారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఎమ్మెల్యే మట్టా రాగమయి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలోఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పలు సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక, ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలు, పేద ఆర్యవైశ్యులకు అందించే సహాయ సహకారాలు ప్రజలకు చాలా స్ఫూర్తి దాయకమని కొనియా డారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు వీల్ చైర్లను అందించారు. దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిను, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా దేవి లను శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, పలువురు మహిళా కమిషనర్లు, ఆర్యవైశ్య సంఘం మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రావు, దోసపాటి శ్రీనివాసరావు, దోసపాటి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు పనులు కల్పించడంలో అధికారులు చొరవ చూపాలి: పిడి వై శేఖర్ రెడ్డి

## రికార్డులు సక్రమంగా నిర్వహించాలి లేకుంటే చర్యలు తప్పవు..

**కనగల్లు, మార్చి 10 (జనంసాక్షి)**



గ్రామాలలో ఉపాధి పథకం ద్వారా కూలీలు పనులు కోరిన వెంటనే కల్పించాలని క్షేత్రస్థాయి అధికారు లను డిఆర్డిఓ పిడి ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి ఆదేశించారు. 2024-2025 సంవత్సరంలో ఉపాధి ఆమె పథకం ద్వారా గ్రామాలలో చేపట్టిన పనులపై గత వారం రోజులపాటు క్షేత్రస్థాయి బృందం తనిఖీ జరిపారు. అందులో భాగంగానే మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమానికి పిడి శేఖర్ రెడ్డి హాజరై 31 గ్రామపంచాయతీల వారిగా 426 పనులకు గాను కూలీల వేతనాల కింద 3 కోట్ల 85 లక్షల21 వేల725 రూ:లు మెటీరియల్ కింద 29 లక్షల 03 వేల 452 రూ:లు ఖర్చు చేసిన పనుల వివరాల నివేదికలను చదివి వినిపిస్తుండగా పిడి నివేదిక పత్రాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ కూలీల హాజర్ పట్టిక సక్రమంగా చేపట్టాలని పని ప్రదేశంలో, కొలతల నిర్వహణ సక్రమంగా జరిగినప్పుడే పనికి తగ్గ వేతనం కూలీలకు అందుతుందన్నారు. జాబు కార్డులో పేరు నమోదు, కూలీల అకౌంట్ నెంబర్లు సరి చూసుకున్న తర్వాతనే ఫీల్డ్ అసిస్టెంట్లు ఆన్లైన్ మాస్టర్లు లో వారి పేర్లను పొందుపరచాలన్నారు రికార్డు లోతప్పులు దొర్లితే సమస్యలు ఉత్పన్నమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ జిల్లావిజిలెన్స్ అధికారి చకిలం వేణుగోపాలరావు, అంబుడ్స్ మాన్ గౌరీ, ఇన్చార్జి ఎంపీడీవో పుట్టా సతీష్ కుమార్ ఏపీవో బి సుధాకర్, ఎస్ఆర్పి గంగరాజు, పి ఆర్ ఏ ఈ రామకృష్ణ, టి ఏ లు ఎం రమేష్, హరికృష్ణ, యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ బృందం ఉన్నారు.



# సర్ సీవీ రామన్ స్ఫూర్తితో విద్యార్థులు రాణించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

శాస్త్ర, సాంకేతికత రంగాలలో దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన సీవీ రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల్లో రాణించి నూతన అంశాలను ఆవిష్కరించాలని జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని సిటీ టాలెంట్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు సైన్స్ అంశాలపై దృష్టి సారించి పరిశోధనలలో రాణించాలన్నారు. వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్ లను చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిటీ టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మురళీధర్, సిటీ ఎలైట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వి. కిరణ్ కుమార్, న్యూ విజన్ హైస్కూల్ హెచ్ఎం సుకృత రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన మండల సర్పంచుల ఫోరం

కనగల్లు, మార్చి 10 (జనంసాక్షి)

రాష్ట్ర రోడ్లు, భవనములు ఓ సినిమాటగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మండల సర్పంచుల ఫోరం మంగళవారం హైదరాబాదులో మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామ పంచాయతీల సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సర్పంచులు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో సర్పంచులు హాజరై ప్రజలతో మమేకమై వారి అవసరాలను తెలుసుకొని గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కారం వైపు ముందుకు వెళ్లాలని కోరారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు అందర్నీ సమన్వాయపరచుకొని అంకితభవంతో పనిచేయాలని, ప్రజల కు జవాబు తనంగా ఉండాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుపు రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఓర్సు పెంటయ్య, సర్పంచులు నర్సింగ్ మురళీధర్ గౌడ్, చిలక రాజు సునీత వెంకటేశం, అందుగుల సువర్ణ వెంకటేశం, వంపు నాగమణి జానయ్య, పర్సనబోయిన వెంకటేశం, కదిరి సైదులు, బైరు నాగమణి నాగయ్య, మల్లేష్, బక్క రాజశేఖర్, పోచమల్ల సురేష్, మరి రాజేశ్వరి నరసింహ, ఎడ్ల గీతా గణేష్, కుంటి గోర్ల పార్వతమ్మ కృష్ణయ్య, తదితరులున్నారు.

# స్త్రీల విద్య కోసం నిరంతర శ్రమించిన మహిళ సావిత్రిబాయి పూలే

**వలిగొండ, మార్చి 10 (జనంసాక్షి)**

మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లలు ముఖ్యంగా బహుజన బిడ్డలు చదువుకోవాలని తద్వారా మహిళల్లో చైతన్య కలుగుతుందని భావించి స్త్రీల విద్య కోసం నిరంతరం శ్రమించిన మహిళ చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం స్వామి, పెరమండ్ల యాదగిరి, పల్లెర్ల రామచందర్, యాస రంగారెడ్డి, కొండూరు సత్తయ్య, మెరుగు వెంకటేశం, దాసరి లింగస్వామి, రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# పరిశుభ్రవార్డుగా 28 ని నిలుపుతా

## సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు

**ఖమ్మం రూరల్, మార్చి 10 (జనంసాక్షి)**

ఏదులాపురం మున్సిపాలిటీలోనే పరిశుభ్రవార్డుగా 28 ని నిలబెడతానని సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు అన్నారు. ప్రజా పాల-ప్రగతి ప్రణాళిక లో భాగంగా కార్మికులు చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త నిర్వహణ, డ్రైనేజీ శుభ్రత, వీధుల పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో వార్డును ఆదర్శంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ జవాన్ హసేన్, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంకు పోటెత్తిన భక్తులు

**కనగల్లు, మార్చి 10 (జనంసాక్షి)**

మండలంలోని ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్దకు మంగళవారంభక్తులు పోటెత్తారు. మూడమసాలు తొలగిపోయి శుభ ఘడియలు రావడంతో కోరిన కోరికలు తీర్చుకోవడానికి భక్తులు కుటుంబ సభ్యులకు ఆలయం కు చేరుకొని గోత్రనామార్చన, కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారి దర్శించుకొని పట్టు వస్త్రాలు, వడి బియ్యం, కానుకలను సమర్పించు కొని తమ మొక్కలను తీర్చుకున్నారు. ఎల్లమ్మ తల్లికి డబ్బ సప్పులతో బోనాలను తీసి ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదక్షణ చేసి దూప, ద్వీప నైవేద్యాలను సమర్పించుకున్నారు.



# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి.. విజయం మీదే

## ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ

**ఖమ్మం, (జనంసాక్షి) :**



ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పి క్యాంపులో గల ఎస్సీ బాలుర వసతి గృహ సముదాయంలో పదో తరగతి విద్యార్థుల కోసం ఈరోజు ప్రత్యేక మోటివేషనల్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మరియు రచయిత అట్లూరి వెంకటరమణ విద్యార్థులకు పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించేందుకు ప్రేరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని, సమయపాలనతో క్రమబద్ధంగా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఆత్మవిశ్వాసం, కృషి, సానుకూల ఆలోచనలతో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించగలరని సూచించారు. పరీక్షలను ఒత్తిడిగా కాకుండా ఒక అవకాశంగా తీసుకుని కృషి చేయాలని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి ఉచితంగా సరఫరా చేయబడిన పరీక్షల సామాగ్రి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు టీ. స్టాలిన్, యన్. రమేష్, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**ఖమ్మం రూరల్, మార్చి 10 (జనంసాక్షి)**

ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు-పోలేపల్లి హై స్కూల్లో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం పరీక్ష సామగ్రిని గోళ్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పంతులు నాయక్ పంపిణీ చేశారు. గోళ్లపాడు, పోలేపల్లి గ్రామాల సర్పంచులు గుండు శ్రావణి, బత్తిని మహేశ్‌తో కలిసి 50 మంది విద్యార్థులకు అవసరమైన ఫ్యాడ్ లు, పెన్నులు, జామెంటరీ బాక్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా పంతులు నాయక్ మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని, విద్యార్థులు శ్రద్ధతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా గ్రామానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగా వెంకట్రావు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మద్ది వీరారెడ్డి, సింగిరెడ్డి బోస్ రెడ్డి, కొండం ప్రభాకర్, తాళ్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## వైరా మున్సిపాలిటీ 3వ వార్డులో స్వచ్ఛత కార్యక్రమం



**వైరా జనంసాక్షి**
వైరా మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మంగళవారం 3వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ బొర్రా ఉమాదేవి మున్సిపల్ కమిషనర్ గురులింగం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వీరన్నతో కలిసి వార్డులోని అంతర్గత రహదారులను స్వయంగా ఊడుస్తూ శుభ్రపరిచారు.
ఈ సందర్భంగా వారు వార్డులోని మురుగు కాలువలను పరిశీలించి, వాటిలో పేరుకు పోయిన సిల్ట్‌ను ఎప్పటికప్పుడు తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని శానిటరీ సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా నిరంతరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బొర్రాఉమాదేవి
మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్సా రవి, బాసాటి రామారావు, ఉయ్యూరు నాగేశ్వరరావు, సురభి శ్రీను, పంది కృష్ణవేణి, ఏదునూరి కోటయ్య, గాలిబు సైదులు, మోటపోతుల భద్రాచలం, కట్ల వెంకన్న, పామర్తి వెంకన్న, సురభి వాసు, తెలగారపు శ్రీను, యడవల్లి శ్రీను, వార్డు శానిటరీ ఇన్‌చార్జ్ ఇండ్ల గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

క్వింటాల్‌కు 2400 మద్దతు ధర ఇవ్వాలి
సిపిఎం వైరా డివిజన్ కమిటీ డిమాండ్



**వైరా జనంసాక్షి**
చేతికి వచ్చిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం వైరా డివిజన్ కమిటీ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. వైరా నియోజకవర్గం పరిధిలో రైతులు పెద్ద ఎత్తున మొక్కజొన్న పంట సాగు చేసినప్పటికీ, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో ఆలస్యం చేయడంతో రైతులు తమ పంటను ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు క్వింటాల్‌కు కేవలం ?1400??1500 మాత్రమే ఇవ్వడం వల్ల రైతులు తీవ్ర నష్టపోతున్నారని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, క్వింటాల్‌కు కనీసం ?2400 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతులు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేసి, తేమ శాతం పేరుతో కోతలు పెట్టకుండా పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర, జాతీయ ర్యాంకులతో బోటని బాలాజీ స్కూల్‌కు కీర్తి

## అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో బోటని బాలాజీ స్కూల్ విద్యార్థుల సత్తా



**దమ్మపేట మార్చి 10 (జనంసాక్షి):**
యూనిఫైడ్ కౌన్సిల్ నిర్వహించిన అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఫలితాల్లో స్థానిక బోటని బాలాజీ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. పలు రాష్ట్ర,జాతీయ స్థాయి ర్యాంకులను సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. ఈ పరీక్షలో టి.ఉదయ్ రాఘవ (8వ తరగతి)రాష్ట్రస్థాయి ర్యాంకు64, జాతీయస్థాయి ర్యాంకు 434 సాధించారు. ఆర్. చర్వాన్(9వ తరగతి) రాష్ట్రస్థాయి ర్యాంకు 109, జాతీయస్థాయి ర్యాంకు969 పొందారు. అలాగే పి.లోహిత్(9వ తరగతి) రాష్ట్రస్థాయి ర్యాంకు?117, జాతీయస్థాయి ర్యాంకు 925 సాధించారు. ఎస్.సాయి సుదీక్ష(6వ తరగతి) రాష్ట్రస్థాయి ర్యాంకు137,జాతీయస్థాయి ర్యాంకు?818 పొందగా,ఏ.జ్యోతి(7వ తరగతి) రాష్ట్రస్థాయి ర్యాంకు279 సాధించారు. మొత్తంగా 350 లోపు ర్యాంకులు 8 మంది విద్యార్థులు సాధించగా,23 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. అలాగే జాతీయ స్థాయి ర్యాంకులు103 మంది విద్యార్థులు సాధించి పాఠశాల విజయకేతనం ఎగరవేశారు. ఈ సందర్భంగా బోటని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ బాలాజీ మాట్లాడుతూ, ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు ఈ విజయాలు సాధించగలిగారని తెలిపారు. కరస్పాండెంట్ నర్సన్,ప్రిన్సిపల్ అనంతరావు, సమన్వయకర్తలు సుధాకర్,నాజియా సుల్తానా, గణిత బోధకురాలు మాధవి,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# పాఠశాలల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**బూర్గంపహాడ్ మార్చి 10 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, పినపాక పట్టీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు 108 మందికి మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాగంటి వెంకటేశ్వరరావు సోమవారం పరీక్షల సమయంకావడంతో పరీక్షా ఫ్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు అందజేశారు. విద్యార్థులు మంచి గా పరీక్షలు రాసి పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమం లో ఎంఈవో యదుసింహరాజు, బూర్గంపహాడ్ సర్పంచ్, ఉపసర్పంచ్లు మందా నాగరాజు, గుండె వెంకన్న, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సిగ్గుచేటు

## పని ప్రదేశాల్లో వెంటనే కనీస సౌకర్యాలు కల్పించాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్



**కొండమల్లేపల్లి, మార్చి 10 (జనంసాక్షి):**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల పొట్టగొట్టే విబిజి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ కోరారు. మండల పరిధిలోని దోనియాల గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ కూలీలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ యూపీఏ వన్ హాయంలో సామాజిక భద్రత వలసల నివారణలో భాగంగా కమ్యూనిస్టు పార్టీలు పోరాడి సాధించిన జాతీయ ఉపాధి ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పథకం పేరుతో ఉపాధి కూలీల పొట్టగొట్టే చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ చట్టానికి వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు ఉద్యమించాలని అయన పిలుపునిచ్చారు. ఉపాధి కూలీలకు పని ప్రాంతాల్లో కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం శోచనీయమన్నారు. ప్రథమ చికిత్స కిట్టులు, టెంట్లు లేకుండా వ్యవసాయ కూలీలతో పనులు చేయిం చుకుంటున్నారన్నారు. ఐరిష్ పేరుతో నానా రకాలుగా ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతు న్నారని అన్నారు. మూడు నాలుగు గంటలు పని చేసిన తర్వాత ఐరిష్ రాకుంటే ఉపాధి కూలీలను ఇంటికి పంపుతున్నారని ప్రత్యా మ్నాయ మార్గాలు లేకుండా పని చేసిన తర్వాత కూడా ఇంటికి పంపడం చాలా దుర్మార్గం అన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు పని చేస్తున్నప్పటికీ కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు వారాలుగా పనిచేసిన డబ్బులు ప్రభుత్వం ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా కొత్తగా పని కార్డు కోసం అప్లై చేస్తున్న వారికి జాబ్ కార్డు ఇవ్వడం లేదని కేవలం ఇందిరమ్మ ఇండ్ల సాంక్షన్ అయిన వారికి మాత్రమే ఇస్తామని సమాధానం చెబుతున్నారని ఇది కార్మికుల పొట్ట కొట్టడమేనని అన్నారు. గడ్డపారలు, పారులు, తట్టలు లాంటి పనిముట్లు ఇవ్వడం లేదని వెంటనే వాటిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా కూలీలపై కక్షగట్టి ఆ చట్టాన్ని రద్దుచేసి పీబీజీ రాంజీ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. గత చట్టంలో కార్మికులకు ఉన్న సౌకర్యాలను ఈ చట్టంలో రద్దు చేసింది అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే రాష్ట్రం 10 శాతం నిధులు ఇచ్చేది అన్నారు. కొత్త చట్టంలో కేవలం 60 శాతం మాత్రమే కేంద్రం ఇస్తుందని చెప్పడం ఉపాధి కూలీలను నట్టేట ముంచడమేనన్నారు. గత 12 సంవత్సరాలుగా బడ్జెట్లో ఉపాధిహామీ పథకానికి నిధులు కోత పెడుతూ వస్తుందన్నారు. ఈ బడ్జెట్లో ఆరు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపాధి కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటుంద న్నారు. పేదల పుట్టగొట్టే చట్టాన్ని తీసుకొచ్చిన బిజెపి ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కూలీలందరూ బిజెపి తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసే వరకు ఐక్యంగా సమరశీల పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగం గ్రామ కమిటీ సభ్యులు దాసరి సునీత, దాసరి విజయ, సైదమ్మ, ఇనుముని అంజమ్మ, గుండాల వెంకటమ్మ, దాసరి తిరుపతమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

# అనుముల రైతు వేదికలో రైతులకు సేంద్రియ వ్యవసాయం పై అవగాహన



**అనుముల, మార్చి 10 జనంసాక్షి:**
అనుముల రైతు వేదికలో మంగళవారం రైతులకు సేంద్రియ వ్యవసాయం, నానో ఎరువుల వినియోగం, హెచ్.టి పత్తి సాగు వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలు, ఆయిల్ పామ్ పంటల సాగు, ఇంటి తోటల పెంపకం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా కీటక శాస్త్రవేత్త డాక్టర్ రాములమ్మ, ఉద్యాన పంటల శాస్త్రవేత్త డాక్టర్ బిందు రైతులకు వివరణ ఇచ్చారు. యూరియా సరైన సమయంలో అందుబాటులో లేకపోతే నానో యూరియా పిచికారీ చేయడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని తెలిపారు. అధిక మోతాదులో యూరియా వినియోగం వల్ల పురుగులు, తెగుళ్లు పెరగడంతో పాటు నేల, నీరు, వాతావరణం కాలుష్యం చెందుతాయని, దాని ప్రభావం మనుషుల ఆరోగ్యంపై కూడా పడే అవకాశం ఉందని వివరించారు. అందువల్ల రైతులు నానో ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. నానో ఎరువుల వాడకం వల్ల రైతుల ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. హాలియా సహాయ వ్యవసాయ సంచాలకురాలు సరిత మాట్లా డుతూ రైతులు చేస్తున్న వ్యవసాయానికి శాస్త్రీయ పద్ధతులు జోడిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని, రసాయన రహిత వ్యవసాయంపై దృష్టి సారించాలని కోరారు. ఏటీఎంఏ ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు విదేశాలలో ఉన్న డిమాండ్ గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి వెంకన్న, వ్యవసాయ అధికారి హర్షిత మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఆత్మ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అధునాతన హంగులతో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## అడ్మిషన్ల కరపత్రాల విడుదల




**మధిర, మార్చి 10 (జనంసాక్షి):** 2026 – 27 విద్యా సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర వారి ఆధ్వర్యంలో మంగళవారం జూనియర్ కళాశాల విద్యార్థులకు కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఉజ్వలమైన భవిష్యత్తుకు ఆనందకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేయుటకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందే చేరాలని తమ యొక్క కోర్సు పూర్తయిన తర్వాత డిగ్రీ కోర్సులను ఎంచుకోవాలని తెలియజేస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఇంటర్మీడియట్ విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష సెంటర్ల నందు కలిసి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవీంద్రారెడ్డి సూచనల మేరకు జరిగిన ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, దోస్త్ కోఆర్డినేటర్ డా. ఎస్ ఇందిర, అధ్యాపకులు పి. శ్రీనివాసరావు, డా. కె రామ కృష్ణ, డా.వి. నాగరాజు, కే.వెంకటేష్, పి లక్ష్మీనారాయణ, షేక్ ఇమ్రాన్ కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు కళాశాలకు ఉన్న సౌకర్యాలు వివరిస్తూ విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు డిగ్రీలో చేరవలసిందిగా కోరడం జరిగింది. కళాశాల నందు బీఏ, బీకాం,బీఎస్సీ జనరల్ మరియు కంప్యూటర్ కోర్సులు ఉన్నాయని తెలియజేశారు. వర్చువల్, డిజిటల్ తరగతి గదులు నైపుణ్యత కలిగిన అధ్యాపకులు, గ్రంథాలయం ఇతర వనరులను వివరించారు.

### ఇందిరమ్మ కాలనీలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన వైస్ చైర్మన్ కట్ల సంతోష్



**వైరా జనంసాక్షి :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డు ఇందిరమ్మ కాలనీ మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మంగళవారం పారిశుద్ధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉన్న చెత్తను పూర్తిగా తరలించేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రమాదకరంగా ఉన్న డ్రైనేజ్ గుంటను పరిశీలించారు. ఇందిరమ్మ కాలనీ పరిసర ప్రాంతాలు మొత్తం శుభ్రంగా ఉండాలని ఎక్కడ పారిశుధ్య లోపం కనిపించకూడదని ఆయన తెలిపారు. ప్రజలు కూడా తమ ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ బడితే అక్కడ వ్యర్థ పదార్థాలు వేయవద్దని ,మనం ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యాలు అంత మంచిగా ఉంటాయని కట్ల సంతోష్ తెలిపారు .ఈ కార్యక్రమంలో ముదిగొండ మహేష్ మరియు ఇందిరమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చండ్రుగొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం



**చండ్రుగొండ, మార్చి 10( జనంసాక్షి)):** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి తెలియజేశారు. మంగళవారం చండ్రుగొండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ ఆవరణలో అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలతో కలిసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. అలాగే శిధిలా వ్యవస్థలో ఉన్న నిర్మాణాలను కూల్చివేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొని కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల పంచాయతీ అధికారి ఎండి ఖాన్, కార్యదర్శి ఎల్ ప్రశాంత్, మాజీ జెడ్పిటిసిలు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, కొనకండ్ల వెంకటరెడ్డి , వార్డు సభ్యులు సూరా వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ పుష్ప, పంతులు, బుంగ శ్రీనివాసు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, కాంగ్రెస్ నాయకులు కీసరి కిరణ్ రెడ్డి, కడియాల పుల్లయ్య, ఎస్.కె నాగుల్ మీరా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న



మధిర, మార్చి 10 (జనంసాక్షి) : ఆత్కూర్ ఆంజనేయ స్వామి గుడి వద్ద మంగళవారం సందర్భంగా ప్రతివారం జరిగే అన్నదాన కార్యక్రమంలో భాగంగా వ్యాపారి ఈదర సుబ్బారావు, రాజేశ్వరి గార్ల కుమారుడు నితిన్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అన్న సూక్తితో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరు వాళ్ళ ఇళ్లల్లో జరిగే అనేక కార్యక్రమాల్లో భాగంగా పేదలకు అన్నదానం విరివిగా చేయాలని వారు కోరారు.ఆత్కూరు ఆంజనేయ స్వామి గుడి వద్ద ప్రతివారం నిర్వహించే ఈ కార్యక్రమానికి దాతలు చేయూతనివ్వాలని వారు కోరారు.క్రమం తప్పకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వెలగపూడి హనుమంతరావు (పూర్ణ) డాల్ కృష్ణ లను ఈదర సుబ్బారావు దంపతులు పలువురు అభినందించారు.

### ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ని కలిసిన దుద్దపూడి గ్రామ దళితులు



**వైరా మార్చి 10 జనంసాక్షి** కొనిజర్ల మండలం దుద్దపూడి గ్రామంలో దిద్దిపూడి గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 81 ,82 ,83 ,లలో గత 70 సంవత్సరముల నుండి నాల స్వాధీన అనుభవంలో ఉన్న పంచరాయి భూమికి సుమారు రెండు ఎకరలకు పట్టాలు ఇప్పించమని కోరుతూ మంగళవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని కలిసి వినతి పత్రం అందించటం జరిగినది .వివరాల్లోకి పోతే దుద్దపూడి గ్రామ రెవిన్యూ అదే గ్రామానికి చెందిన అమర్లపూడి భాస్కర్ ,అమర్లపూడి రమేష్ ,అమర్లపూడి తేజ ,అమర్లపూడి పుల్లయ్య ,అమర్లపూడి రవి ,అమర్లపూడి అనిల్, ఆమ్మర్లపూడి ఆనందరావు ,గుజ్జర్లపూడి రామయ్య, గుజ్జర్లపూడి బాలసౌరి ,అను దళితులు వారి తాతల తండ్రుల నుండి గత 70 సంవత్సరముల నుండి స్వాధీన అనుభవంలో ఉన్న పంచరాయి భూమికి కొనిజర్ల మండల అధికారులు , వైరా మున్సిపాలిటీ అధికారులు అట్టి భూమిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పేద వర్గాలైన దళితులు తండ్రుల నుండి మా స్వాధీన అనుభవంలో ఉంటూ పశువుల మేపుకుంటూ మేము అనుభవిస్తున్నటువంటి భూమికి పట్టాలు ఇప్పించమని గత అనేక సంవత్సరములుగా రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ పట్టాల ఇవ్వకపోగా మా నుండి బలవంతంగా గుంజుకొని ప్రభుత్వ అవసరాలకు వాడుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అని ఆరోపిస్తూ గతంలో కొనిజర్ల మండల తాసిల్దార్‌ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రాలు ఇప్పించినప్పటికీ అవే ప్రయత్నాలు కొనసాగుతున్నందున తప్పని పరిస్థితుల్లో హైదరాబాదులోని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య ,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ కు కలసి వినతి పత్రం ఇచ్చి న్యాయం చేయాలని కోరినారు .ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజి నాయక్ ,అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి నాయక్, సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ కొనిజర్ల మాజీ జడ్పిటిసి యర్రా బాబు ,వైరా సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, దుద్దుపూడి మాజీ సర్పంచ్ మాచర్ల నాగభూషణం, బాధితులతో బాధితులతో కలిసి వినతి పత్రం అందించారు.

## గాలికుంటు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ○ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత




**మధిర, మార్చి 10 (జనంసాక్షి) :** జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలో అంబారుపేట గ్రామం నందు అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ప్రారంభించారు మధిర పశు వైద్యశాల వైద్యులు డాక్టర్ పండరి బాబు అసిస్టెంట్ డైరెక్టర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉమా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుజాత మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వారి సహాయంతో ప్రతి ఆరు నెలలకు చేపడుతున్న గాలికుంటు వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలను సద్వి నియోగం చేసుకొని పశుసంపదను సం రక్షించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు. పశు వైద్యులు మాట్లాడుతూ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు మండలంలో ఈనెల 10వ తారీఖు నుండి ఏప్రిల్ 9వ తారీకు వరకు అన్ని గ్రామాలలో ప్రతి నాలుగు నెలలు నిండిన పశువులకు సిబ్బంది తో టీకాలు వేయించాలని టీకాలు వేయించిన పశువుల ఆధార్ నెంబర్ గుర్తింపు ట్యాగ్ ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని టీకాలు వేయించిన తర్వాత ఫోన్లో ఓటీపీ ద్వారా నమోదు చేయించి సహకరించగలరని కోరారు. గాలికుంటు వ్యాధి అంటువ్యాధి వైరస్ వలన సోకుతుంది ఈ వ్యాధి వలన మరణశాతం తక్కువ అయినప్పటికీ పశువులలో ఉత్పాతకశక్తి పునరుత్పత్తి శక్తి సామర్థ్యం కుంటుపడుతుంది ఈ వ్యాధి తీవ్రత దేశవాళి పశువుల కంటే సంకరజాతి పశులలో ఎక్కువగా వస్తుందని, ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరుగుతుంది ఈ వ్యాధి లక్షణాలు వివరించారు. రైతు తన పశువులకు తప్పకుండా టీకాలు వేయించాలని తెలిపారు.ఈ పశు వైద్య శిబిరం నందు మండల పశు వైద్య సిబ్బంది లక్ష్మణరావు , శశిరేఖ , కొండల రావు కిరణ్ జనతరాణి , యాస్మిన్ , సహాయ సిబ్బంది జానీబీ, కరీమాన్, సాయి చంద్రిక, అరుణ్, వెంకటేశ్వర్లు, గోపాల మిత్రులు కృష్ణ, వలరాజు, సురేష్, మురళి, బోసు, గోవిందు,అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## హామీలపై పరిమితమైన అనంతారం రోడ్డు

### గిరిజన గ్రామాలపై కొనసాగుతున్న వివక్ష - సీపీఐ(ఎం)

**కారేపల్లి, మార్చి10(జనంసాక్షి) :**



కారేపల్లి మండలంలో పూర్తి గిరిజన గ్రామమైన అనంతారం వెళ్ళు రహదారి నిర్మాణం హామీలకే పరిమతమైందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ 2004లో బీటీ రోడ్డు మంజూరైనా కేవలం కంకర రోడ్డువేసి వదలేశారన్నారు. అప్పటి నుండి కంకరతేలిన రోడ్డుపైనే నిత్యం ప్రయాణిస్తూ 8 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతారం, రేగులగూడెం, రామకృష్ణాపురం గ్రామాల ప్రజలు తప్పని సరిగా రోజూ ఈ రహదారిపైనే రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఆ గ్రామాలకు వెళ్లాలంటే రోడ్డు సరిగా లేక ఆటోలు రాక పోవటంతో ప్రజలు ఇబ్బంధులు పడుతున్నారు. ఆ రహదారి మరమ్మతులు చేయాలని అధికారులుకు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇస్తున్నా వారు హామీలు ఇవ్వటం తప్ప అచరణలో చూపటం లేదన్నారు. అనంతారం రహదారిని పరిశీలిస్తే గిరిజన గ్రామాలపై పాలకులు వివక్షత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ రహదారి బాగుకోసం సీపీఐ(ఎం) ఇప్పటికే గ్రామస్తులను సమీకరించి అందోళనరూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చామన్నారు. ఈరహదారిని ఆర్ అండ్ బీ లేద విశాఖ స్టీల్ డోలమైట్ యాజమాన్యం ద్వారా బీటీ రోడ్డు వేయిస్తామన్నా ప్రజాప్రతినిధులు మాటపై నిలబడలేదన్నారు. ఇప్పటికైనా వైరా ఎమ్మెల్యే ఈ రహదారి పై దృష్టి పెట్టి అనంతారం రైల్వేగేట్ నుండి అనంతారం-చీమలవారిగూడెం- రేగులగూడెం- రామకష్ణాపురం వరకు బీటి రోడ్డు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.

## అర్చక పురోహితులకు పంచాగాల వితరణ

**కారేపల్లి, మార్చి10 (జనంసాక్షి) :**



కారేపల్లికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి మంగళవారం నూతన సంవత్సర పంచాగాల ను పురోహితులకు వితరణ చేశారు. కారేపల్లి శివాలయంలో విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం కారేపల్లి, కామేపల్లి, గార్ల, రఘునాధపాలెం మండలాల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఇందుర్తి సురేందర్ రెడ్డి పంచాంగ పుస్తకాలను సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాస శర్మకు అందజేశారు. ఈసందర్బంగా పురోహిత సంఘం అధ్యక్షులు కైలాసశర్మ మాట్లాడుతూ పురోహితులకు 9 ఏండ్లుగా పంచాంగ ఎపుస్తకాలను సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి అందించటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో పురోహిత సంఘం ఉపాధ్యక్షులు వెలవలపల్లి వెంకటసురేష్ శర్మ,కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ శర్మ ,తుంగతుర్తి రామకఅష్ణ శర్మ, రామరాజు ఉదయ్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి కళాశాలకు కంప్యూటర్ వితరణ

**కారేపల్లి, మార్చి10(జనంసాక్షి) :**

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శ్రీ కోటమైసమ్మ ఆలయ ధర్మకర్త ప్రముఖ వైద్యులు డాక్టర్ పర్సాపట్టాభి రామారావు-డాక్టర్ పర్సా విజయలక్ష్మిలు మంగళవారం కంప్యూటర్ వితరణ చేశారు. డాక్టర్ పర్సా విజయలక్ష్మి, మల్లాది కార్తీకల మాతృమూర్తి హేతువాది, స్త్రీవాద రచయిత్రి మల్లాది సుబ్బమ్మ ట్రస్ట్ ద్వారా రూ.20వేల విలువైన కంప్యూటర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారికి అందజేశారు. ఈసందర్బంగా డాక్టర్ పర్సా దంపతులు మాట్లాడుతూ పేద విద్యార్ధులు అభ్యున్నతికి తమ ట్రస్ట్ ద్వారా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికి విద్యార్ధులకు కావల్సి మెటీరియల్, ప్రతిభ పురస్కారాలు ఇస్తున్నట్లు తెలిపారు. మరిన్ని అందించనున్నట్లు తెలిపారు. దాతలను కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.





## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

**కారేపల్లి, మార్చి10(జనంసాక్షి) :**

చంద్రు పౌండేషన్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్ధులకు పరీక్ష సామాగ్రిని మంగళవారం అందజేశారు. పౌండేషన్ స్థాపకులు సూర్యతండా ఉపాధ్యాయులైన భూక్యా వీరన్న కోమట్లగూడెం, కస్తూర్భావిద్యాలయం, గేటుకారేపల్లి, పేరుపల్లి, మూలపోచారం పదోతరగతి విద్యార్ధులు 250 పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈసందర్బంగా భూక్యా వీరన్న మాట్లాడుతూ ఆర్ధికంగా వెనకబాటు ఉన్న విద్యార్ధులుకు పౌండేషన్ ద్వారా తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మవీరభద్రం, పాఠశాల హెచ్‌ఎంలు శారదా, ఝాన్సీసౌజన్య, జయరాజు, లక్ష్మి ఆనంద్, చంద్రు ఫౌండేషన్ సభ్యులు రవి, రమేష్ , భాను శ్రీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ-సర్వే పై రెవిన్యూ సదస్సులు

### తహసిల్దార్ పి శ్రీనివాసరావు

**నూతనకల్ మార్చి10 (జనంసాక్షి)**



మండల పరిధిలోని గుండ్ల సింగారం, దిర్శనపల్లి రెవెన్యూ గ్రామాలలో భూముల రీ సర్వే గురించి మంగళవారం రెవిన్యూ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో రైతులకు రీ సర్వే వలన కలిగే ఉపయోగాలను, భూతగాదాలు లేకుండా భూ సరిహద్దులను ఏర్పాటు చేయబడును అని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు అందరూ రైతులు మరియు ప్రజలు కూడా ఈ రీ సర్వే కు సహకరించాలని తద్వారా ప్రతి రైతు భూమికి భూధార్ నెంబరు కూడా సర్వే పూర్తి అయిన తదుపరి కేటాయించబడుతుందని వారు వివరించడం జరిగినది రైతులందరు కూడా ఇట్టి రీ సర్వే తో భూములకు రక్షణ కలుగుతుందనే నమ్మకంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో సహాయ సంచాలకులు సర్వే మరియు ల్యాండ్ రికార్డుల అధికారి శ్రీనివాసరెడ్డి ,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, సర్వేయర్, ఉఖా లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**రామన్నపేట, మార్చి 10 (జనంసాక్షి):**

మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ పై అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆందోళన చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పెట్రోల్ పంపులలో మంటలు చెలరేగినప్పుడు వాటర్ కాకుండా ఇసుక,కార్బన్ డై ఆక్సైడ్,ఫోమ్ ద్వారా అదుపుచేస్తారన్నారు.భవనాల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెలువడే దట్టమైన పొగ కారణంగా ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఈ సమయంలో చేతి రుమాలు మన ముఖానికి చుట్టుకొని నేలపై ప్రాకుతూ ప్రమాదం నుండి భయపడాలని సూచించారు.ఫైర్ ఇంజన్ లో వాటర్ ఫిల్లింగ్ ఇతర ఉపకరణాలు ఎలా ఉపయోగిస్తారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు,ఫైర్ స్టేషన్ ఆఫీసర్ మధుసూధన్ రెడ్డి,లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్.భీకు,డ్రైవర్ కాశీరాం,ఫైర్ ఫైటర్స్ జే.వెంకటేశ్వర్లు,సిచ్.మధు,పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.




## బునాదిగాని చెరువులోకి నీరు

# రైతన్నలకు ఆనందం

**వలిగొండ, మార్చి 10 (జనంసాక్షి)**



మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో బసవపురం రిజర్వాయర్ నుండి నీరు మంగళవారం బునాది గాని చెరువులోకి చేరడంతో రావడానికి అహర్నిశలు కృషిచేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతన్నలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, మాద శంకర్, కొండూరు సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలతోనే ప్రమాదాల నివారణ

### సి.జి.ఎం. నాగమల్లేశ్వర రావు

2026 వ సంవత్సరానికి గాను భారత ప్రభుత్వ జాతీయ భద్రతా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించి విశిష్టమైన గుర్తింపును డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సాధించిందని, ఇటువంటి ఉన్నత పురస్కారం అందరి సమిష్టి కృషి వల్లనే సాధ్య పడిందని తెలియచేస్తూ కార్మికులందరికీ తమ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం వారి తరపున స్వీట్లు అందచేసారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

### పీఓడబ్ల్యూ నిరసన

**నూతనకల్ మార్చి10 (జనంసాక్షి)**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను రూ.60 పెంచడం సామాన్య ప్రజలపై మరింత భారాన్ని మోపుతున్నదని పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ విమర్శించారు పెరిగిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నూతనకల్ మండల కేంద్రంలో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నూతనకల్ దంతాలపల్లి మెయిన్ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మల్టీనేషనల్ మరియు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజలపై ధరల భారం మోపుతోందని ఆరోపించారు కార్పొరేట్ సంస్థలకు రుణాలు మాఫీ చేస్తూ,సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ధరల భారాన్ని తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు దేశంలో గత అనేక సంవత్సరాలుగా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతూనే ఉన్నాయని కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తగ్గించలేదని విమర్శించారు ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుందని వారి జీవన ప్రమాణాలు క్షీణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజల సమస్యలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు ,జిల్లా ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు మేకల రాజేశ్వరి,కంచర్ల నర్సమ్మ, దగ్గుల మల్లయ్య,పులుసు సుజాత, కూసు జయసుధ, మల్లేశ్వరి, కామ్రూ, రామ తార, కావ్య , భూపాల్ రెడ్డి, ముప్పాని సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

